ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07.01.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రోడ్డు నిర్మాణంలో బయో-బిటుమెన్ మిశ్రమాన్ని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసిన మొట్టమొదటి దేశంగా భారత్ ప్రపంచ పటంలో నిలిచిందని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.
2. భారత్-ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే పలు అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు చర్చించారు.
3. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈరోజు ఏడుగురు మహిళలతో సహా 26 మంది మావోయిస్టులు అధికారుల ముందు లొంగిపోయారు.
4. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రానున్న రెండు రోజుల్లో తీవ్ర చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------------

**REV. GADKARI - BITUMEN**

రోడ్డు నిర్మాణంలో బయో-బిటుమెన్ మిశ్రమాన్ని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసిన మొట్టమొదటి దేశంగా భారత్ ప్రపంచ పటంలో నిలిచిందని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ముడి చమురు ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోకార్బన్‌ల నల్ల జిగట మిశ్రమం ఈ బిటుమెన్. ఇది రోడ్డు నిర్మాణంలో కీలకమైన బైండర్‌గా పనిచేస్తుంది. న్యూఢిల్లీలో జరిగిన CSIR టెక్నాలజీ బదిలీ వేడుకలో ప్రసంగిస్తూ మంత్రి... పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుందని

అన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికత వైపు బయో-బిటుమెన్ ఒక పరివర్తనాత్మక ముందడుగని మంత్రి అన్నారు.

**BYTE - NITIN GADKARI**

ఈ సందర్భంగా శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భారత్ క్లీన్ అండ్ గ్రీన్ రహదారుల నూతన శకంలోకి ప్రవేశించిందని అన్నారు. 'వ్యర్థాల నుండి సంపద' మిషన్‌కు కూడా తోడ్పడుతుందని, ఆత్మనిర్భర్ భారత్ అనే లక్ష్యానికి మద్దతు ఇస్తుందని చెప్పారు.

**BYTE JITENDRA SINGH**

**NSD**

-----------------------

**REV PM - NETANYAHU**

భారత్-ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో చర్చించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, పరస్పర విశ్వాసం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇరు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టపరుచుకునేందుకు ఉమ్మడి ప్రాధాన్యత అంశాలను ఇరువురు నాయకులు పంచుకున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఖండించాలని వారు పునరుద్ఘాటించారు.

**NSD**

-----------------------

**GDP-GROWTH**

గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, 2025-26లో స్థూల దేశీయోత్పత్తి 7.4 శాతంగా వృద్ధి చెందుతుందని గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ ప్రసార రంగానికి

సంబంధించిన సేవలు 7.5 శాతం వృద్ధి చెందుతాయని తెలిపింది. ఉత్పాదక, నిర్మాణ రంగాలు ఏడు శాతం వృద్ధి రేటును సాధిస్తాయని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

------------------------

**SOMNATH SWABHIMAN PARV**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే ఆదివారం గుజరాత్‌లో 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్'లో పాల్గొంటారు. రేపటి నుండి, ఈ నెల 11వ తేదీ వరకు సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ నిర్వహిస్తారు. ఏడాది పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 1951లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేతుల మీదుగా పునరుద్ధరించిన ఆలయ ప్రారంభోత్సవ 75వ వార్షికోత్సవంలో భాగంగా ఈ వేడుకలు జరుగుతున్నాయి.

ఈ చారిత్రక సాంస్కృతిక ప్రాముఖ్యతపై ప్రముఖ చరిత్రకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత విష్ణు పాండ్య.. తన అభిప్రాయాలు ఆకాశవాణితో పంచుకున్నారు.

**NSD**

------------------------

**TEXTILE CONFERENCE**

అస్సాం లోని గువహాటి లో జాతీయ జౌళీ మంత్రుల సదస్సు 2026 రేపటి నుండి ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో వస్త్ర రంగంలో విధానాలు, పెట్టుబడులు, సుస్థిరత, ఎగుమతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక పురోగతుల గురించి చర్చిస్తారు. 2030 నాటికి భారత్ ను ప్రపంచ జౌళి ఉత్పాధక కేంద్రంగా మార్చాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు జౌళీ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. భారతీయ జౌళీ పరిశ్రమ వృద్ధి, వారసత్వం, ఆవిష్కరణ అన్న ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ఎగుమతుల పెంపు, ఉపాధి కల్పన, సమగ్ర అభివృద్ధిలపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జౌళి శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరవుతారు.

**NSD**

------------------------

## CHHATTISGARH NAXALS

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈరోజు ఏడుగురు మహిళలతో సహా 26 మంది మావోయిస్టులు అధికారుల ముందు లొంగిపోయారు. వారిలో 13 మందిపై 65 లక్షల రూపాయల రివార్డు ఉంది. ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతాలలో వీరు పలు హింసాత్మక సంఘటనలలో పాల్గొన్నారని పోలీస్ సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. లొంగిపోయిన వారికి 50 వేల రూపాయల చొప్పున సహాయం అందించామని, ప్రభుత్వం తరపున వారికి పునరావాసం కల్పిస్తామని చవాన్ చెప్పారు.

**NSD**

------------------------

## INDIA ENERGY WEEK:

ఇండియా ఎనర్జీ వీక్ 2026 ఈనెల 27 నుండి గోవాలో ప్రారంభం కానుంది. సురక్షితమైన, స్థిరమైన ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వ నాయకులు, పరిశ్రమల కార్యనిర్వాహకులు ఆవిష్కర్తలను ఈ నాలుగు రోజుల కార్యక్రమం ఒకే వేదిక పైకి తీసుకురానుంది. ఈ కార్యక్రమం ఇంధన భద్రతను బలోపేతం చేయడం, పెట్టుబడులను ప్రోత్సహించడం డీకార్బనైజేషన్ (కర్బన ఉద్గారాల తగ్గింపు) కోసం ఆచరణాత్మక మార్గాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుందని పెట్రోలియం, ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ తెలియచేసింది. అమెరికా, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఆసియా-పసిఫిక్ ప్రాంతాల నుండి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

------------------------

## ISRO - PSLV C62

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఈనెల 12న PSLV C62 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తుంది. ఆంధ్రప్రదేశ్, శ్రీహరికోట లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈనెల 12వ తేదిన

ఉదయం 10 గంటల 17 నిమిషాలకు ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించబోతోందని సామాజిక మాధ్యమ పోస్టులో ఇస్రో తెలియజేసింది. ఈ ఉపగ్రహం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ DRDO వ్యూహాత్మక ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఈ ప్రయోగం ద్వారా భారత్, ఇతర దేశాలకు చెందిన 18 సహ ఉపగ్రహాలను కూడా అంతరిక్షం లోకి పంపనున్నారు.

**NSD**

------------------------

**JAISHANKAR - LUXEMBOURG**

దశాబ్దాలుగా భారత్ కు వ్యతిరేకంగా ఉగ్రవాదానికి మద్దతునిస్తూ పాకిస్తాన్ లో శిక్షణా శిబిరాలను నిర్వహించడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను భారత్ తీవ్రంగా ఖండిస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. లక్సెంబర్గ్ లో జరిగిన ఒక సమావేశంలో మీడియాను ఉద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సహాయకారిగా ఉండే దేశాలతో భారత్ ఒక రకంగా వ్యవహిస్తోందని, పాకిస్థాన్ వంటి దేశాలతో మరోలా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

బైట్ ... జై శంకర్

**NSD**

------------------------

**IMD - COLD WAVE**

పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రానున్న రెండు రోజుల్లో తీవ్ర చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రేపు మధ్యప్రదేశ్, జార్ఖండ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా చలిగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల వరకు తగ్గుతాయని IMD తెలిపింది. రానున్న రెండు రోజుల్లో పంజాబ్, హర్యానా, చండీగఢ్ లలో దట్టమైన పొగమంచు కురుస్తుందని ఆ శాఖ పేర్కొంది. జమ్మూ-కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్,

మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఈశాన్య ప్రాంతాలలో కూడా దట్టమైన పొగమంచు కురుస్తుందని తెలిపింది.

**NSD**

**-----------------------**

**BS EP-I 07.01.2026**

**REV. GADKARI - BITUMEN**

**Road, Transport and Highways Minister Nitin Gadkari has said that India has become the first country in the world to commercially produce bio-bitumen in the road construction.** Bitumen is a black viscous mixture of hydrocarbons produced by fractionation of crude oil, and it serves as a crucial binder in road construction.

While addressing the CSIR Technology Transfer Ceremony in New Delhi, the Minister congratulated CSIR for this historic milestone. Mr Gadkari said that the initiative will help in reducing pollution from crop residue burning. The Minister said that bio-bitumen is a transformative step towards the vision of Viksit Bharat 2047.

**BYTE NITN GADKARI**

**https://x.com/nitin_gadkari/status/2008810711892570414?s=20**

Speaking on this occasion, Science and Technology Minister Dr Jitendra Singh said that by achieving this milestone, India has entered into the new era of clean and green highways. He said that the initiative will also aid the Waste to Wealth mission and support country's vision of Atma Nirbhar Bharat.

**(BYTE JITENDRA SINGH IN GNR MAIL)**

**<><>SAMARTH/DIPENDRA/1752 HRS**

**BS EP-I 07.01.2026**

**GDP-GROWTH**

The real Gross Domestic Product (GDP) has been estimated to grow by 7.4 per cent in 2025-26 against the growth rate of 6.5 per cent during the last fiscal year. As per the first advance estimates of GDP for the current financial year, the real GDP is estimated to attain a level of over 201 lakh crore rupees in the current financial year, against the provisional estimates of GDP for 2024-25 of over 187 lakh crore rupees.

The Ministry of Statistics and Programme Implementation said, the buoyant growth in services sector has been found to be a major driver in the estimated real growth. The Ministry said, trade, hotels, transport, communication and services related to broadcasting sector has been estimated to grow by 7.5 per cent during this fiscal. The manufacturing and construction in the secondary sector has been estimated to achieve a growth rate of seven per cent.

**<><>DIPENDRA/1651**

**BS** **EP-I**

**07.01.2026**

**REV PM - NETANYAHU**

Prime Minister Narendra Modi spoke to Israel Prime Minister Benjamin Netanyahu today over phone and discussed ways to further strengthen India-Israel Strategic Partnership. **During the conversation, both leaders identified shared priorities to strengthen the India-Israel Strategic Partnership, guided by shared democratic values, deep mutual trust and a forward-looking vision. They reiterated zero-tolerance approach towards terrorism in all its forms and manifestations and reaffirmed their commitment to fight this menace. The two leaders also exchanged New Year greetings and wished the people of both countries peace and prosperity.**

**<><>SUPARNA/1637 hrs**

**NEELAM** **DP-II**

**07-01-26**
**CHHATTISGARH NAXALS**

In Chhattisgarh's Sukma district, 26 Naxalites surrendered today, including 13 who were carrying a collective bounty of 65 lakh rupees. According to the Superintendent of Police Kiran Chavan, the cadres, including seven women, turned themselves in before senior police and CRPF officials, under the Poona Margem rehabilitation initiative. Chavan added they were active in the People's Liberation Guerrilla Army (PLGA) battalion, South Bastar division, Maad division and Andhra Odisha Border division of Maoists and were involved in several incidents of violence in Abujhmad, Sukma in Chhattisgarh and bordering areas of Odisha. The cadres said they were also impressed by the state government's surrender and rehabilitation policy of the state government. All the surrendered Naxalites were provided an assistance of Rs 50,000 each and will be further rehabilitated as per the government's policy.

**SAKSHI/PTI/1345 HRS**

**NEELAM DP-I 07.01.2026**
**IMD - COLD WAVE**

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions over Punjab, Haryana, Chandigarh, Odisha and Rajasthan over the next two days. It has also predicted cold wave conditions over Madhya Pradesh, Jharkhand, Vidarbha and Chhattisgarh for tomorrow. IMD has forecast gradual fall in minimum temperatures by 2 to 3 degree Celsius over Delhi, Punjab, Haryana and Chandigarh during the next 24 hours.

The weather agency has forecast dense to very dense fog in Punjab, Haryana, Chandigarh and Uttar Pradesh during the next two days. The dense fog is also expected over Jammu-Kashmir, Ladakh, Himachal Pradesh, West Bengal, Madhya Pradesh, Bihar, Uttrakhand and the north-eastern parts of the country.

Meanwhile, dense fog conditions have disrupted train services in several parts of the country. According to Northern Railways, more than 50 Delhi-bound trains are running late due to low visibility conditions in the morning.

**<><>DIPENDRA/1330**

**NEELAM:: DIVYA DP-I 07.01.2026**

**SOMNATH SWABHIMAN PARV**

Prime Minister Narendra Modi will will visit Somnath in Gujarat on Sunday and attend 'Somnath Swabhiman Parv' as year-long activities have been planned at Somnath. The year 2026 marks one thousand years since the first attack on Somnath took place.

The Somnath Swabhiman Parv will be observed from tomorrow 8th January to 11th January, featuring year-long spiritual, cultural, and social activities. The celebrations also coincide with the upcoming 75th anniversary of the restored temple's inauguration, which was led by Sardar Vallabhbhai Patel in 1951.

The Prime Minister in his recent article noted that while aggressors of the past have faded into history, the temple stands tall as a testament to the unbreakable courage of the Indian people.

Noted historian and Padmashree awardee, Vishnu Pandya, shared his insights on the deep historical and cultural significance of this milestone.

**(BYTE : VISHNU PANDYA)**

**APARNA KHUNT /AHMEDABAD/ MAIL/ 1327 HRS.**

**INDIA ENERGY WEEK**

India Energy Week 2026 will be organised in Goa from 27th of this month. The four days event will bring together government leaders, industry executives and innovators to advance a secure, sustainable and affordable energy future. Petroleum and Natural Gas Ministry said, the event will focus on strengthening energy security, catalysing investment and advancing practical and scalable pathways for decarbonisation. The delegations from the Americas, Europe, the Middle East, Africa and the Asia-Pacific region are expected to participate in the programme. According to the International Energy Agency's World Energy Outlook 2025, India alone is projected to account for more than 23 per cent of global incremental energy demand by 2050, largest for any country. India has continued to strengthen domestic exploration and infrastructure to enhance long-term energy security. Petrol retail outlets have expanded from around 52 thousand in 2014 to over one lakh in 2025.

**ISRO - PSLV C62**

The Indian Space Research Organisation (ISRO) will launch the PSLV-C62 mission on 12th of this month. In a social media post, ISRO

announced that the satellite will be launched from the Satish Dhawan Space Centre, Sriharikota, Andhra Pradesh at 10:17 AM.

The primary payload of the mission is Earth Observation Satellite, EOS-N1, an imaging satellite developed for strategic purposes by the Defence Research and Development Organisation. The mission will also carry 18 co-passenger satellites from various Indian and international users.

**TEXTILE CONFERENCE**

The National Textiles Ministers' Conference 2026 will begin tomorrow in Guwahati, Assam. The two-day Conference aims to provide a platform for deliberations on policy, investment, sustainability, exports, infrastructure development, and technological advancement in the textile sector. The Textile Ministry said, the conference aligns with the government's vision of positioning India as a global textile manufacturing hub by 2030, with a focus on boosting exports, employment generation, and inclusive growth. The Conference will be held under the theme India's Textiles: Weaving Growth, Heritage and Innovation, will bring together Textile Ministers and senior officials from States and Union Territories across the nation.

**JAISHANKAR - LUXEMBOURG**

India has criticised Pakistan for running training camps for decades to support terrorism in the country and efforts to normalising it. External Affairs Minister, Dr S Jaishankar said this while addressing media in Luxembourg. The Minister that India will deal with the countries that are helpful in a different way and the countries do the kind of things which Pakistan does in a different way.

**(S/B: Jaishankar)**